## టేస్ట్ బడ్డర్స్ ఆధ్వర్యంలో సరికొత్త

# 'పీనట్స్ బార్' ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 2024:**

టేస్ట్ బడ్డర్స్ హాస్పిటాలిటీ ఆధ్వర్యంలో హైటెక్ సిటీ ఐకియా ఎదురుగా ఆర్ఎంజెడ్ స్కైవ్యూ 10 దగ్గర సరికొత్త 'పీనట్స్ బార్' ను ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐ%డ%సీ, ఐటీ, ఈ%డ%సీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా ఐటీ రంగంలో హైదరాబాద్ శర వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అనేక ఐటీ కంపెనీలు తమ ప్రధాన కార్యాలయాలు, అభివృద్ధి కేంద్రాలను ఇక్కడ స్థాపిస్తున్నాయని చెప్పారు. దీంతో దేశ, విదేశాలకు చెందిన నగరంలో స్థిరపడుతున్నారని తెలిపారు. విధుల అనంతరం వినోదం, విశ్రాంతి అవసరమన్నారు. మౌలిక సదుపాయాలు కలిగి ఉండటం వల్ల నగరం మరింత ఉత్సాహవంతంగా ఉంటుందన్నారు. పీనట్స్ బార్ తెరవడం అనేది ఈ డైనమిక్ వాతావరణానికి దోహదపడే స్వాగతించే పరిణామం అన్నారు. పీనట్స్ బార్‌లోని కేతన్ అగర్వాల్ నేతృత్వంలోని బృందం హాస్పిటాలిటీ, రెస్టారెంట్ వ్యాపారంలో అనుభవం కలిగిన బృందం అన్నారు. ఈ సందర్భంగా పీనట్స్ బార్ సహ-వ్యవస్థాపకుడు సమీర్ కుమార్ ఓరుగంటి మాట్లాడుతూ ఇది మా తాజా అవుట్‌లెట్ అన్నారు. సాఫ్ట్‌వేర్ ప్రేక్షకులు విశ్రాంతి తీసుకోవడానికి సరైన ప్రదేశమన్నారు. మాది ఏడేళ్ల నాటి బ్రాండ్ అని, రూ. 50 కోట్ల టర్నోవర్‌ను సాధిస్తుందని తెలిపారు. విస్తరణతో రెండేళ్లలో వంద కోట్లకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీనట్స్ బార్ సహ వ్యవస్థాపకుడు కేతన్ అగర్వాల్ మాట్లాడుతూ హైదరాబాదులో టేస్ట్ బడ్డర్స్ హాస్పిటాలిటీ 2016లో ప్రారంభమైందన్నారు. ఆహార, పానీయాల విభాగంలో ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. హైదరాబాద్, పూణె రెండు చోట్లా కలదన్నారు. జనాదరణ పొందిన ఫ్యాట్ పిజియన్ బార్ హాప్ వంటి ప్రియమైన బ్రాండ్లు



ఉన్నాయన్నారు. పీనట్స్ బార్ ముంబయి వీధుల పాత కాలం నాటి మనోజ్ఞత, 80, 90 నాటి పార్సీ కేఫ్‌ల కలయిక అన్నారు. ఇంటీరియర్ ఆకర్షణీయంగా ఉంటుందన్నారు. పీనట్స్ బార్ ముంబయి ఐకానిక్ స్ట్రీట్ కల్చర్, పార్సీ కేఫ్ సంప్రదాయాలను కళ్లకు కడుతుందన్నారు. క్లాసిక్ లైటింగ్ ఫిక్చర్‌లు అతిథులను పాత కాలానికి తీసుకువెళ్లనుందని తెలిపారు. పాత కాలపు పోస్టర్లతో గోడలను అలంకరించామన్నారు. రెట్రో సంగీతం మనస్సుకు హాయిని ఇస్తుందన్నారు. ఈ బార్లలో ప్రతి మూల ముంబయి పాత కాలం నాటి కేఫ్‌ల వెచ్చదనం, మనోజ్ఞతను రేకెత్తించేలా రూపొంచబడిందని తెలిపారు. విశాలమైన ప్రాంతంలో విస్తరించి ఉన్న ఈ పీనట్స్ బార్లో ఇండోర్, అవుట్‌డోర్, ప్రైవేట్ డైనింగ్ విభాగాలతో రెండు వందల సీటింగ్ కలదన్నారు. వైబ్రెంట్ ఓపెన్ బార్ ప్రత్యేక కాక్‌టెయిల్‌ల అందిస్తుం దన్నారు. స్ట్రీట్ ఫుడ్ డిలైట్స్ నుంచి హార్టీ హోమ్-స్టైల్ డిష్‌లు కలవన్నారు. ప్రతి ఒక్కరిని ఆహ్లాదపరిచేలా ఏదో ఒకటి ఉంటుందన్నారు. రిచ్, ఫ్లేవర్‌ఫుల్ ఎపిటైజర్‌లు, కబాబ్, బనానా స్ప్లిట్స్, బేబీ క్రోసెంట్స్, సిట్రస్ పుడ్డింగ్ వంటి టైమ్‌లెస్ డెజర్ట్‌లను ఆస్వాదించవచ్చని చెప్పారు. ప్రతి వంటకం రుచికరంగా ఉంటుందన్నారు. సంప్రదాయ కాక్‌టెయిల్‌లు, టాఫీ బెకాన్, మ్యాంగో టోఫీ, టిప్సీ కాలా ఖట్టా వంటి పానీయాలు కలవన్నారు. ధర ప్రతి ఒక్కరూ ఆనందించేలా ఉంటుందని తెలిపారు. వింటేజ్ డెకర్, హాయిగా ఉండే సెట్టింగ్ అతిథులను అలరించనుందని తెలిపారు. ప్రస్తుత బ్రాండ్‌ల విజయాన్ని ఆధారం చేసుకొని.. టేస్ట్ బడర్స్ హాస్పిటాలిటీ భారతదేశం అంతటా విస్తరించాలని చూస్తుందన్నారు. విశిష్టమైన డైనింగ్, నైట్ లైఫ్ అనుభవాలను విస్తృత ప్రేక్షకులకు అందించాలనే లక్ష్యంతో రాబోయే రెండేళ్లలో పూణే, బెంగళూరు, ముంబయి, ఢిల్లీ, టైర్-2 నగరాలతో సహా ప్రధాన నగరాల్లో అడుగు పెట్టడానికి ప్రణాళికలు ఉన్నాయన్నారు. విస్తరణ ఫ్రాంచైజీ, యాజమాన్యం ఈ రెండు మోడల్‌లలో ఉంటుందన్నారు. పీనట్స్ బార్ ఎఫ్ఓసీఓ (ఫ్రాంచైజ్ ఓన్డ్ కంపెనీ ఆపరేటెడ్) మోడల్ వైపు మొగ్గు చూపుతుందని తెలిపారు.


## ముస్లిం సోదర, సోదరీమణులకు

# బక్రీద్ శుభాకాంక్షలు

**బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ**



**కొత్తగూడెం, జూన్16(కెరటం ప్రతినిధి)**

ముస్లిం సోదర, సోదరీమణులకు బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు, త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించు కుంటూ..ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలాషించారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు

# బక్రీద్ శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు**



**కొత్తగూడెం, జూన్16(కెరటం ప్రతినిధి)**

బక్రీద్ పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ముస్లిం సోదరి, సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి, అమితమైన భక్తికి బక్రీద్ పండుగ ప్రతీకని పేర్కొన్నారు. ప్రవక్త శాంతి బోధనలను అనుసరించాలని, తోటి వారిపట్ల త్యాగం, కరుణ సహనం ప్రదర్శించాలనే సందేశాన్ని బక్రీద్ నుంచి నేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు తెలిపారు. అవసరంలో ఉన్నవారికి సాయం చేయడం, భక్తిభావంతో అన్నీ పంచుకోవడం వంటి ఎన్నో గొప్ప లక్షణాలను బక్రీద్ సూచిస్తుందని అన్నారు. పండుగ సోదరభావాన్ని మరింత పెంపొందించాలని, శాంతిని సంతోషాన్ని నింపాలని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆకాంక్షించారు.